@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శుక్రవారం, 27 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04







## అభివృద్ధిని చూసి దేశం
# గర్విస్తోంది

**పాలమూరు ఉమ్మడి జిల్లా నాడు వలస బాట- నేడు ప్రగతి బాట**
**మరోసారి ఓటు వేసి గువ్వల బాలరాజును గెలిపించండి**

- కృష్ణమ్మ నీటితో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తా
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజానీకం...

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 26:

అభివృద్ధిని చూసి దేశం గర్విస్తుందని ఎక్కడ లేని సంక్షేమ అభివృద్ధి ఫలాలు మన రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి చేరుతుం డడం పట్ల తెలంగాణ రాష్ట్రం వైపు ఇతర రాష్ట్రాలు ఎదురు చూస్తున్నాయని బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. గురువారం అచ్చంపేటలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజక వర్గం అన్ని మండలాల నుండి అశేష ప్రజానీకం తరలివచ్చారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నేడు వలసల బాట పట్టేదని, తెలంగాణ రాష్ట్రం మిగతా 2లో..

## కాంగ్రెస్ అంటేనే
# రైతు విరోధి

- ఈసీకి ఫిర్యాదుతో రుజువైంది..
- ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదు
- ఇంటింటికీ మంచినీళ్లు ఆపాలని ఫిర్యాదు చేస్తారేమో..
- 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో?
- అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా?
- కాంగ్రెస్‌పై మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు

2

## ప్రతిపక్షాల మాటలకు
# బలికావొద్దు

- అభివృద్ధి ఏంటో గమనించండి
- నాడు గంజి అంబలి కేంద్రాలుగా ఉన్న పాలమూరు
- వనపర్తి పచ్చదనంతో రైతన్నలు కలకల
- ఐదు మెడికల్ కాలేజీలు సాధించిన ఘనత మీ మంత్రులదే
- పిడికెడు మందితో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నం..
- మీ మంత్రి నిరంజన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- భారీ బహిరంగ సభకు తరలివచ్చిన ప్రజానికం

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, అక్టోబర్26:

రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాల మాటలు విని బలికా కండి, అభివృద్ధి పరిపాలన చూసి మీ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీకి వేసి గెలిపించండి అంటూ సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన భారీ మిగతా 2లో..





## ఇంటర్ పరీక్షల ఫీజు
# గడువు పెంపు

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్26:

**తెలంగాణ ఇంటర్** పరీక్షల ఫీజు గడువు తేదీలను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. అయితే, ఇవాళ్టి నుంచి అనగా ( అక్టోబర్ 26)వ తేదీ నుంచి ఫీజు చెల్లింపు ప్రక్రియ స్టార్ట్ అయి.. నవంబర్ 14వ తేదీ వరకు ఎలాంటి జరిమానా లేకుండా విద్యార్థులు ఫీజును చెల్లించవచ్చని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అనివార్య కారణాల వల్ల నవంబర్ 14వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించని స్టూడెంట్స్ నవంబర్ 16 నుంచి 23వ తేదీ వరకు 100 రూపాయల మిగతా 2లో..




# రైతులపై కాంగ్రెస్ కక్ష

- రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దారుణం
- రైతులు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం
- మీడియా సమావేశంలో హరీష్ రావు హెచ్చరిక

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్26:

**కాంగ్రెస్ పార్టీ రైతుల** పట్ల ఉన్న వ్యతిరేకతను మరోసారి చాటుకుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతుబంధు పథకం అనేది కొత్త పథకం కాదని.. అలాంటిది ఈ సమయంలో దాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు.రైతుబంధు మిగతా 2లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా , మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

నేటి ఫోకస్ న్యూస్








# అభివృద్ధిని చూసి దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి..)

సాధించుకున్న అనంతరం అభివృద్ధి పథం లో ముందుకు వెళ్తూ కరువు జిల్లా నుండి ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఇతర రాష్ట్రాల నుండి పనుల కోసం వలసల బాట పట్టారన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కడుపునిండా తిండి లేక హరిగోశపడుతూ బ్రతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వలసల బాట పట్టే వారన్నారు. రాష్ట్రం సాధించుకున్న తొమ్మిదిన్నర ఏళ్లలో ఎన్నో ప్రాజెక్టులు కట్టుకొని రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గతం లో 60 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయ్యేవని, రాష్ట్రం సాధించుకున్న తర్వాత మూడు కోట్ల టన్నుల బియ్యం ఉత్పత్తి కావడం పట్ల రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల కరెంటు అందించడం గర్వించదగ్గ విషయమన్నారు. అదేవిధంగా దళితుల పట్ల ఏ ప్రభుత్వాలకు రాణి ఆలోచన మన ప్రభుత్వం చేసి దళిత బంధు స్కీం ను ప్రవేశపెట్టడం దేశం గర్విస్తుందన్నారు. రైతు బంధు, కళ్యాణ లక్ష్మి, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు పెంచి వారిని అక్కున చేర్చుకున్నామన్నారు. ఈ ప్రాంతానికి ఉమామహేశ్వర, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు. ప్రతిపక్షలైన కాంగ్రెస్, బిజెపి పార్టీలపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. మీ యువ నాయకుడు ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తో మీ అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ప్రజలకు భరోసా ఇచ్చాడు. అప్పర్ ప్లాట్ కు సాగునీరు అందించే బాధ్యత నాదని సభాముఖంగా తెలిపారు. 75 లక్షల నుండి రెండు లక్షల ఎకరాల కు సాగునీరు అందిస్తానన్నారు. మన ప్రభుత్వం ప్రాజెక్టుల ద్వారా రైతులకు ఆదుకోవాలని చూస్తుంటే ప్రతిపక్షాల నేతలు పనులు ఆపేందుకు కుట్రలు, కుతంత్రాలు పన్ని192 కేసులు పెట్టడం జరిగిందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత నాదన్నారు. కులం మతం భేదాభిప్రాయాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. విద్య రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు 1000 రెసిడెన్షియల్ పాఠశాలను నెలకొల్పేమన్నారు. ఈ ప్రాంతంలో మీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కోరినట్లుగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానన్నారు. ధరణి ఫోల్డర్ ద్వారా ప్రతి రైతుకు ఒక్క గుంట కూడా పక్కకు పోకుండా పకడ్బందీ ప్రణాళికలు ధరణి లో పొందుపరచడం జరిగిందన్నారు. ధరణి ఫోల్డర్ ద్వారా పూర్తిగా ఆ రైతుకే హక్కు చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని, ప్రజలు ఆగం కాకుండా మీ అమూల్యమైన ఓటును ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి తీరాలన్నారు. మన రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఈ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో ఎం అభివృద్ధి చేశారో ఆలోచించి మీ ఓటును కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీపై మీరు చూయిస్తున్న అభిమానాన్ని, ప్రేమని చూస్తుంటే అచ్చంపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి ప్రస్తానన్నారు. ఈ నల్లమల్ల ప్రాంతంలో పర్యాటక ప్రదేశంగా మంచి హబ్ గా దగ్గరుండి తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జెడ్పి చైర్ పర్సన్ శాంతకుమారి, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎన్నికల ఇన్చార్జి ఇంతియాజ్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడ్ల నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, ఉప్పునుంతల పిఎసిఎస్ చైర్మన్ భూపాల్ రావు, అచ్చంపేట రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, జడ్పిటిసిలు, పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.








# ప్రతిపక్షాల మాటలకు బలికావొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

బహిరంగ సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... నాడు ఉమ్మడి పాలమూరు జిల్లా గంజి, కేంద్రాలతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసే వారన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న 9 ఏళ్లలో వలసల జిల్లాగా ఉన్న నేడు పసిడి పంటలతో రైతులు కళ్ళల్లో సంతోషం చూస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రం వైపు పనుల కోసం పరుగులు తీస్తున్నారన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ లు మంత్రులుగా ఉండి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మీ ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఐదు పాలిటెక్నికల్ కాలేజీలు తెప్పించుకున్న ఘనత వారిదన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో దళిత బంధు, రైతు బందు, 24 గంటల కరెంటును ఇవ్వడం పట్ల అన్ని రాష్ట్రాలు ఆశ్చర్యపోతున్నారన్నారు. 50 ఏళ్ల నుండి రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పాలన కొనసాగిన తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా మార్చిన ఘనత మంత్రులది ప్రధాన మంత్రులదే అన్నారు. తెలంగాణ ప్రజల కన్నీటి కోసం ఆనాడు పాలించిన పాలకులకు తెలదని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డం కొంద్రు వెస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టులు శరవేగంగా చేపడుతుంటే 190 కేసులు పెట్టి ఆపాలని చూసిన దుర్మార్గులు వారన్నారు. ప్రజలు గమనించు నీ విలువైన ఓటుకు అమ్ముడుపోకుండా ప్రతిపక్ష నాయకులకు మోసపోకుండా గమనించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఐదు ప్రాజెక్టులను కట్టి కృష్ణాజిల్లాలను తెలంగాణలో ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు అనేక ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. ఇప్పటికే వనపర్తి జిల్లా సాగునీరుతో రైతన్నలు కళ్ళలో ఆనందం కనబడుతుందని తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రతి ఎకరానికి సాగునీరు త్రాగునీరు అందించే దిశగా ముందుకెళ్తున్నామని ప్రజలకు భరోసా కల్పించారు. కాంగ్రెస్ నాయకులు దోచుకోవడమే తప్ప ప్రజలకు సేవ చేసేది లేదన్నారు. ఒక్కసారి గమనించి మీరు మీ ఇళ్లలోకి వెళ్లిన తర్వాత ఎవరికి ఓటు వేస్తే బాగుంటుంది అని ప్రశ్నించుకోవాలని గుర్తు చేశారు. మీ ఇద్దరు మంత్రులు ఈ జిల్లాలకు ఉండడం మీ అదృష్టం గా భావించండి అన్నారు. పట్టుదల ఉన్న మంత్రులతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మంత్రి నీళ్ల నిరంజన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అధికారులు, జెడ్పిటిసిలు, ఎంపిటీసీలు, కార్యకర్తలు, మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.



# రైతులపై కాంగ్రెస్ కక్ష

(మొదటి పేజీ తరువాయి..)

పొందిన 69 లక్షల రైతులు కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడతారని హెచ్చరించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటిదాకా రూ.75 వేల కోట్లను రైతులకు రైతుబంధు ద్వారా ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రైతుల నుంచి పన్ను కట్టించుకుంటే.. కేసీఆర్ రైతులకు డబ్బులు పంచారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెప్పినా ప్రజలు ఓట్లు వేయరు. 69 లక్షల మంది రైతులు కేసీఆర్ కు అనుకూలంగా ఉన్నారు. రైతు బంధు తరహాలోనే పెన్షన్లు, కేసీఆర్ కిట్ కూడా అపమంటారేమో అనిపిస్తోంది. రైతుల జోలికి వస్తే కబర్దార్ అని హెచ్చరిస్తున్నా. డిపాజిట్లు గల్లంతు చేస్తామని హెచ్చరిస్తున్నాము. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. కర్ణాటక ప్రజలు కొడంగల్, గద్వాల్ లో కరెంట్ విషయంలో ఆందోళన చేశారు. కర్ణాటకలో మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ పాలనలో నాణ్యమైన కరెంట్ ఇస్తూ ఎరువులు కూడా అందిస్తున్నాం. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతు బందు కేసీఆర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు శత్రువుగా మారింది. రేపు కాంగ్రెస్ పార్టీ వస్తే రైతు బంధుకు రాం రాం చెబుతారు. కేవలం మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తారు. 11సార్లు కాంగ్రెస్ కు అధికారం ఇస్తే ఒక్క పైసా ఇవ్వలేదు. మాకు రెండు సార్లు అవకాశం ఇస్తే 11 సార్లు రైతు బంధు ఇచ్చాము. ఒక నెల రోజులు కాంగ్రెస్ కుట్రలతో పథకాలు ఆగినా మళ్ళీ మేం అధికారంలోకి రాగానే ఇస్తాం. రైతు రుణమాఫీ కోసం ఎన్నికల సంఘానికి లేఖ రాశామని అన్నారు. రైతుబంధు ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేయడం రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తోందని.. మరోమారు కాంగ్రెస్ రైతుల పట్ల వ్యతిరేకతను చాటుకుందని మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తలకిందులు తపస్సు చేసినా రైతుబంధు లబ్దిదారులు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. అందుకే రైతుల మీద కక్ష పెంచుకున్నారని.. రైతుబంధు ఆపాలని అంటున్నారని మండిపడ్డారు. రైతుల జోలికి వస్తే కబర్దార్ అంటూ కాంగ్రెస్‌ను హెచ్చరించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు.


## రాజకీయాలంటే దివాళాకోరు

# సవాళ్లేనా?

- నేనేం చేశానో దేశమంతా చూసింది
- పదేళ్లకింద తెలంగాణకు నేటికి ఎంతో తేడా
- నా దమ్ము అంతా మీరే.. అదేంటో మీరే చూపాలి
- అచ్చంపేట సభలో సీఎం కేసీఆర్ పిలుపు

నేటి ఫోకస్ న్యూస్, అచ్చంపేట-అక్టోబర్26:

**కొడంగల్‌కురా..** కొడవలితోరా.. గాంధీ బొమ్మకు వద్దకు రా.. అని సవాళ్లు విసురుతున్నారు. ఇది రాజకీయం అవుతుందా.. దీన్ని రాజకీయం అనుకోవచ్చునా..? అంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తీరుపై సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కేసీఆర్ దమ్ము ఏంటో ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము.. ఈ దమ్ము గట్టిగా బయలెల్లుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన భారీ మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజ కవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీ ర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించా రు. పదేండ్ల కింద తెలంగాణ ఎలా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించాలని ప్రజలకు కేసీఆర్ సూచించారు. కరెంట్, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. వలస బతుకులు, పటాకులు కాలినట్టు మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలుడు. ఆ గోస యాది చేసుకుంటే భయం అయితది. అంత గోస అనుభవించింది తెలంగాణ. 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం మనదే. కాంగ్రెసోళ్లు పోయి కర్ణాటకలో నరికారు.. కానీ కరెంట్ ఇవ్వలేదు. కర్ణాటక రైతులు కరెంట్ కోసం ధర్నాలు చేస్తున్నారు. ఇండియా మొత్తంలో ప్రధాని రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ లేదు అని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రయాణం జరిగేటటువంటి ఈ పదో ఏడాదిలో మళ్లా ఒక్కసారి ఎన్నికలు వచ్చాయని కేసీఆర్ తెలిపారు. విషయం మొత్తం మీకు తెలుసు. ఎలక్షన్‌లో ఏం జరుగుతదో కూడా మీకు తెలుసు. 24 ఏండ్ల నాడు ఎవరు లేరు. ఇవాళ లేచినోడు లెవ్వనోడు లేచి కేసీఆర్ నీకు దమ్మున్నదా..? కేసీఆర్ దంగల్‌కు రా అని ఒకడు.. నువ్వు గాంధీ బొమ్మ కాడికి రా అని ఒకడు.. అసలు ఇవి సవాళ్లేనా..? ఇది రాజకీయం అవుతుందా..? రాజకీయం అనుకోవచ్చునా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి.. ఎన్నికల్లో ప్రజలు గెలిచే పరిస్థితి రావాలి.. అప్పుడే బతుకులు బాగుపడుతాయి అని కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో ఇవాళ మాట్లాడే సిపాయిలు ఎక్కడ ఉన్నారో తెలియదు. ఊరు, వాడ పక్షిలాగా తిరిగి యావత్ తెలంగాణను ఉద్యమ కెరటంగా తయారు చేస్తే తెలంగాణ వచ్చి బతికిపోయాం. గద్దకు పడ్డాం. డిండి మీద నుంచి వచ్చాను. చాలా దూరం దుందుభి నది కనబడుతుంది. చెక్ డ్యాంలు కనబడుతున్నాయి. దుమ్ము లేసిపోయిన దుందుభిలో నీళ్లు కనబడు తున్నాయి అని కేసీఆర్ తెలిపారు. పాలమూరులో గంజి కేంద్రాలు, అంబలి కేంద్రాలు వెలిసినప్పుడు ఈ నాయకులు ఎక్కడున్నారు అని కేసీఆర్ ప్రశ్నించారు. గొంతులు ఎండి నీళ్ల కోసం ఐదు కి.మీ. నడిచినప్పుడు, అర్ధరాత్రి కరెంట్ కోసం పోయి చచ్చిన నాడు, ముంబై వలస పోయినప్పుడు ఈ కొడుకులు ఒక్కడన్న ఉన్నాడా. ఎవడన్నా వచ్చిండ్రా.. రేపు వస్తారా. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు. వారి మాటలు వినొద్దు. నేను చెప్పే మాటలను వినండి.. ఆలోచించండి. ఒకప్పుడు నేను పోరాటం చేశాను. ఇప్పుడు మీరు పోరాటం చేయాలి. తెలంగాణ కోసం నేను బయల్దేరినప్పుడు ఎవరికీ నమ్మకం లేదు. పిడికెడు మందిని పెట్టుకుని, పోరాటం చేశాం. నిజాయితీగా, దమ్ము, ధైర్యంతో ముందుకెళ్తే.. విధిలేక తెలంగాణను ఇచ్చారని కేసీఆర్ గుర్తు చేశారు. ఇక రాష్ట్రంలో బీజేపీ ముఖ్యమంత్రులు దిగుతారని కేసీఆర్ అన్నారు. వారి రాష్ట్రాల్లో మంచినీళ్లు, కరెంట్ ఇవ్వలేనోళ్లు వచ్చి ఉపన్యాసాలు చెబుతారు. కానీ కేసీఆర్ దేశానికి ఒక మార్గదర్శనం చూపించారు. ఇండియాలో ఒక్కటే ఒక్క స్టేట్.. ఇంటింటికీ మంచి నీళ్లు ఇచ్చేది మనమే. కేసీఆర్ దమ్ము సంగతి ఇండియా అంతా చూసింది. మీరంతా కేసీఆర్ దమ్ము.. ఈ దమ్ము గట్టిగా బయల్లెలుతే దుమ్ము దుమ్ము లేస్తది. లెవ్వాలి. నవంబర్ 30న దుమ్ము రేగాలి. బ్రహ్మాండమైన మెజార్టీతో బాలరాజు గెలిచి రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.



## ఇంటర్ పరీక్షల ఫీజు

# గడువు పెంపు

(మొదటి పేజీ తరువాయి..)

జరిమానాతో ఫీజు కట్టే అవకాశాన్ని కల్పించింది. ఇక, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 4వరకు 5 వందల రూపాయల ఫైన్ తో, అలాగే, డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు వెయ్యి రూపాయలతో, డిసెంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు 2 వేల రూపాయల జరిమానా ఫీజు వవిద్యార్థులు చెల్లించవచ్చని తెలంగాణ ఇంటర్ బోర్డు తెలిపింది.

# కాంగ్రెస్ రైతు విరోధి: కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్26:



మంత్రి కే తారక రామారావు కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేయడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదంటూ పేర్కొన్నారు. 'రైతుబంధు' నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు. ఇంటింటికీ మంచినీళ్లు, 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో? అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా? అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతులు భరించరు అంటూ కేటీఆర్ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అంటేనే.. రైతు విరోధి .. అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్.. కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది.. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నారు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక 3 గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.. అంటూ మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో రాశారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధు అపాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని కేవలం అక్కసుతో ఆపేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే 11సార్లు పంట సీజన్లకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల కోడ్ పేరు చెప్పి రైతులకు సహాయం ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇలా కోడ్ పేరుచెప్పి ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటికి మంచినీళ్లు.. 24 గంటల కరెంటును కూడా ఆపెయ్యమంటరా..? అని ప్రశ్నించారు. మరీ అన్ని సంక్షేమ పథకాల్లో కూడా కేసీఆరే కనిపిస్తడు కదా? దీంతో అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపాలంటుందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే%ా% రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని, అన్నదాతల పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరని హెచ్చరించారు. అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలను ప్రజలు కట్ చేయడం పక్కా అన్నారు కేటీఆర్. ఇప్పటికే.. నమ్మి ఓటేసిన పాపానికి.. కర్ణాటక రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు.. కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారన్నారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసేలా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

# కొడంగల్‌లో రోడ్డెక్కిన కర్నాటక రైతులు

(నేటి ఫోకస్ న్యూస్-కొండగల్,అక్టోబర్26)

కర్నాటకలో కరెంటు కోతలతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి షాక్ కొడుతోంది. ఇప్పుడు టీపీసీసీ చీఫ్ రేవంత్ ఇలాకాలో కర్నాటక రైతులు ఆందోళన చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో కర్నాటక రైతులు ఆందోళన చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మొద్దంటూ..ప్లకార్డులు ప్రదర్శిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలను నమ్మి ఓట్లేసి మోసపోయామని రైతులు చెప్పారు. ఏ ఒక్క గ్యారంటీ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని ఆలోచించి ఓట్లు వేయాలని కర్నాటక రైతులు సూచించారు. తమ ప్రాంతంలో రేవంత్ రెడ్డి వచ్చి ప్రచారం నిర్వహించారని అందుకే తాము ఇక్కడ ప్రచారం చేస్తున్నామన్నారు వాళ్లు. ఇక నిన్న గద్వాలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేశారు కర్నాటక రైతులు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో నిరసనకు దిగారు. తమ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. కేవలం 3 నుంచి 4 గంటలు మాత్రమే కరెంటు ఇస్తోందని..దాంతో పంటలు ఎండిపోతున్నా యంటున్నారు. అదే పార్టీ ఇప్పుడు తెలంగాణలో ఆరు గ్యారెంటీలతో మరోసారి మోసం చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆ పార్టీని నమ్మి మోసపోవద్దంటూ నినాదాలు చేశారు కర్నాటక రైతులు. ఇప్పుడు ఇదే బీఆర్ఎస్‌కు ఆయుధంగా మారింది. కర్నాటక రైతుల ఆందోళనతో కాంగ్రెస్



ఆరు గ్యారంటీలకు బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ షురూ చేసింది. కాంగ్రెస్ ఇచ్చే హామీల అమలుకు సాక్ష్యం కర్నాటక రైతుల ఆందోళన అంటూ గులాబీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణలో కూడా పరిస్థితి ఇలాగే అవుతుందంటోంది బీఆర్ఎస్.

## నా నలభైఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు చూడలేదు : తుమ్మల

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,అక్టోబర్26)



"నా నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత అరాచకం చూడలేదు" అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం 8వ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ... అధికారాన్ని అడ్డుపెట్టుకొని పోలీ సులను ప్రైవేట్ సైన్యంగా మార్చారన్నారు. బెదిరింపులు దౌర్జన్యంతో కాంగ్రెస్ నేతలను భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మంలో అరాచక పాలన తరమి కొట్టడానికి కాంగ్రెస్ శ్రేణులు కథం తొక్కాలని పిలుపునిచ్చారు. దేశంలో మత విద్వేషాలు లేకుండా భారత్ జొడో యాత్రతో యావత్ దేశాన్ని ఐక్యం చేసిన రాహుల్ గాంధీ ఆహ్వానంతో కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. నియంత రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. కొంత మంది పోలీస్ అధికారులు పరిధి దాటి కాంగ్రెస్ నేతల్ని ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. నెల రోజులు తరువాత అధికారం లేని వారి కోసం అధికారులు తమ జీవితాలు నాశనం చేసుకోవొద్దని సూచించారు. పోలీస్ అధికారులు తమ పద్దతి మార్చుకోకపోతే ప్రజా తిరుగుబాటు చూస్తారని హెచ్చరించారు. అహంకార పాలనకు పాతరేసి ఖమ్మం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ని గెలిపించాలని తుమ్మల కోరారు.

## ఆ వార్తలు అన్నీ అబద్ధాలు

### నేను ఏ పార్టీలో చేరడం లేదు : డికే అరుణ

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్26)



కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు వస్తున్న వార్తలను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఈ విషయంపై గురువారం డీకే అరుణ్ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని మైండ్ గేమ్ ఆడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ జాతీయ నాయకత్వం తనను గుర్తించి జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చిందని, మోడీ నాయకత్వంలో పని చేయడానికి అదృష్టం ఉండాలని అన్నారు. కనీసం తన స్పందన తీసుకోకుండా వార్తా కథనాలు రాయడం సరైంది కాదని మండిపడ్డారు. తన రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించాల్సిన హక్కు మీడియాకు ఎవరు ఇచ్చారంటూ కాంగ్రెస్‌లో తన చేరికపై దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలను ప్రశ్నించారు. తనపై దుష్ప్రచారం చేసిన మీడియా సంస్థలపై పరువు నష్టం దావా వేస్తానని డీకే అరుణ హెచ్చరించారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్

### ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్26)

బీఆర్ఎస్‌కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు కీలక నేతలు పార్టీని వీడిన విషయం తెలిసిందే. తాజాగా మరో ఎమ్మెల్సీ పార్టీకి షాక్ ఇచ్చారు. ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామ లేఖను సీఎం కేసీఆర్ కు దామోదర్ రెడ్డి పంపించారు. స్థానిక సమస్యలు పట్టించుకోక పోవడం వల్లే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఓట్ల కోసం నీచరాజకీయాలు

- రైతుల పొట్టకొట్టడానికి సిద్ధం
- కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధి గంగలో: కవిత

నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-అక్టోబర్26:



నాలుగు ఓట్ల కోసం ప్రజల కడుపు కొట్టె నీచమైన దుర్మార్గానికి కాంగ్రెస్ తెరలేపింది అని కవిత మండిపడ్డారు. బీఆర్ఎస్ రాజకీయ సుస్థిరత సాధించింది.. రాజకీయ సుస్థిరత లోపిస్తే మన అవకాశాలు ఎత్తుకుపోయే అవకాశం ఉంటదన్నారు. ఐటీ డెవలప్‌మెంట్‌లో బెంగళూరును క్రాస్ చేశామన్నారు. రాష్ట్రానికి ఐటీ హబ్‌లు వచ్చాయి.. ఇండస్ట్రీయల్ జోన్లు కూడా వస్తున్నాయని తెలిపారు. తెలంగాణను పట్టణీకరణ చేస్తున్నాం. కాంగ్రెస్ ఆరోపణలు చూస్తే వాళ్ల అభద్రతా భావం కనిస్పిస్తుంది. అందుకే సంక్షేమ పథకాలు ఆపే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరుట్లలో ఓడిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి, ఈటల రాజేందర్ గజ్వేల్‌లో పోటీ చేసిన తమ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదని ఆమె స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ ఎన్నికలు రాహుల్ గాంధీ, రైతులకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని కవిత పేర్కొన్నారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ పార్టీకి రైతులు తగినబుద్ది చెప్తారన్నారు. పేదలకు రేషన్ బియ్యం, ఆసరా పెన్షన్లు, బీడీ పెన్షన్లు, మిషన్ భగీరథ తాగునీరు, ఇండ్లకు, పరిశ్రమలకు 24 గంటల కరెంట్, షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి.. ఈ పథకాలన్నింటినీ ఎన్నికల కోడ్ పేరు చెప్పి ఆపేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందా..? దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ వచ్చిన తర్వాతనే కరెంట్ వచ్చింది కదా.. కాంగ్రెస్ వాళ్ల ఇండ్లకు కూడా కరెంట్ ఆపాల్సిన అవసరం ఉందన్నారు కవిత. బీజేపీ లాగా పేర్లు మార్చి పథకాలు పెట్టడం లేదన్నారు. యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్ అనే కాంగ్రెస్ హామీ.. ఎన్నికల హామీ మాత్రమే అని కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో జాబ్ క్యాలెండర్ ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కవిత ధ్వజమెత్తారు. 2010లో ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీలను చేర్చకుండా బీసీలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు.

## రైతుబంధు పాతరేసే కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి : మంత్రి కెటిఆర్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్26)



రైతుబంధు పథకానికి పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్?కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మంత్రి కేటీఆర్ అన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రైతు బంధును నిలిపివేయాలంటూ ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా విమర్శించారు. 'ఇంటింటికి మంచినీళ్లు.. 24 గంటల కరెంటు కూడా ఆపెయ్యమంటరేమో?.. అందులో కూడా కేసీఆరే కనిపిస్తడు కదా?. కాంగ్రెస్ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నరు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

## సంక్షేమ పథకాలే గెలుపునిస్తాయి : దాస్యం విజయభాస్కర్



(నేటి ఫోకస్ న్యూస్-వరంగల్,అక్టోబర్26)

రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించబోతున్నదని చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ భట్టుపల్లిలో నిర్వహించే ప్రజా దీవెన సభ ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక సభలు నిర్వహించి,10 ఏండ్లలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. 80 వేల మందితో ప్రజా దీవెన సభను ఏర్పాటు చేస్తున్నారని, ముచ్చటగా మూడోసారి కూడా కేసీఆర్ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పథకాల గురించి విమర్శించే అర్హత ప్రతిపక్ష పార్టీలకు లేవన్నారు. అభివృద్ధి పథకాల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒక మోడల్ గా తయారైందన్నారు. దేశ ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారని పేర్కన్నారు. గ్యారంటీ లేని వారంటీ లేని పథకాలతో కాంగ్రెస్ పార్టీ మిగతా రాష్ట్రాల్లో అమలుపరిచే విషయంలో ఫెయిల్ అయిందని విమర్శించారు. అమలుకు సాధ్యం కాని పథకాలతో కాంగ్రెస్ పార్టీ దగా చేస్తుందని మండిపడ్డారు. తనకు అధిక మెజారిటీ ఇచ్చి, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, డిసిసిబి చైర్మన్ మార్నెని, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దుర్మార్గం : మంత్రి జగదీశ్‌రెడ్డి



(నేటి ఫోకస్ న్యూస్-సూర్యాపేట,అక్టోబర్26)

రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం కాంగ్రెస్ పార్టీ దుర్మార్గానికి పరా కాష్ట అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. కాంగ్రెస్ పార్టీ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ రద్దుల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ చర్యల పై ప్రజలు ఉద్యమిం చాలన్నారు. కాంగ్రెస్ తీరు ఉచిత విద్యుత్, మిషన్ భగీరథను కూడా ఆపేలా ఉందన్నారు. కేసీఆర్ పథకాలు ఆపాలని కుట్ర చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మోడల్ పథకాలు ఇతర రాష్ట్రాల ప్రజ లు అడుగుతున్నారనే భయం పట్టుకుం దన్నారు. కర్ణాటకలో ఏకంగా కరెంట్ కోసం సబ్ స్టేషన్లలో మొసళ్లు వదిలే దుస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ పద్దుల పార్టీ కాదు రద్దుల పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని ఎదగనీయకుండా చే యాలని కాంగ్రెస్, బీజేపీలు కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేసే పార్టీని ప్రజలు గుర్తించాలి. బీజేపీ పాలనలో పెనం నుంచి పొయ్యిలో పడ్డ చందంగా దేశ ప్రజల పరిస్థితి మారిందన్నారు. ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. గ్రామాల్లో ఆ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం : తలసాని శ్రీనివాస్‌యాదవ్



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్26)

వచ్చే శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి విజయం సాధించడం ఖాయమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బన్సీలాల్ పేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి తలసానికి ఇంటింటా మంగళ హారతులు పట్టి, శాలువాలతో సత్కరించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. సనత్ నగర్‌ను గతంలో ఎన్నడూ జరుగనంత అభివృద్ధి చేశామన్నారు. మురుగు నీరు, తాగు నీరు సమస్యలు తీర్చామని చెప్పారు. అభివృద్ధికి కేరాఫ్‌గా సనత్ నగర్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి కోసం అత్యధిక మెజార్టీతో తనని గెపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌వి నీచమైన రాజకీయాలు: ఈటల

(నేటి ఫోకస్ న్యూస్-సిద్దిపేట,అక్టోబర్26)

బీఆర్ఎస్‌ది నీచమైన కల్చర్ అని గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ విరుచుకుపడ్డారు. గురువారం వర్గల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యా సరస్వతి ఆలయాన్ని ఈటెల దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన మీటింగులు తాను ఏర్పాటు చేసుకోవాలి.. ప్రచారం చేసుకోవాలి.. కాని ఇతరుల మీటింగులను అడ్డుకోవడం దుర్మార్గమని మండపడ్డారు. ఇలాంటి నీచమైన పనే హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ ఆచరించిందని తెలిపారు. గజ్వేల్‌లోనూ అదే పని చేస్తున్నదన్నారు. ఇప్పటి వరకు తమకున్న సమాచారం మేరకు గజ్వేల్‌లో తమ మీటింగ్‌కు ప్రజలు రాకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని వ్యాఖ్యలు చేశారు. గ్రామాల్లో దావత్‌లు ఇవ్వడం, డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెడుతున్నట్లు తెలుస్తోందన్నారు. ఇవన్నీ కుట్రలు, కుతంత్రాలు హుజురాబాద్‌లో కూడా చేశారని.. మళ్ళీ ఇక్కడ చేస్తున్నారన్నారు. వారి కుట్రలను, ప్రలోభాలను, అడ్డగోలుగా డబ్బుల పంపిణీ అధిగమించి హుజురాబాద్‌లో ఎలాగైతే విజయం సాధించామో అలాగే ఇక్కడా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మన కడుపుకొట్టి, నోరు కొట్టి వేల కోట్లు సంపాదించి, ఆ డబ్బుతో మన ఆత్మగౌరవాన్ని కొనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గజ్వేల్‌లో ప్రయివేటు కంపెనీల కోసం భూములు గుంజుకుని పేదవారి ఉసురు పోసుకున్నారన్నారు. ఇక్కడ జరిగే యుద్ధం మహాభారత కురుక్షేత్రాన్ని తలపించబోతున్నదన్నారు. కౌరవులకు, పాండవులకు



జరగబోయే ఈ యుద్ధంలో ధర్మానిదే విజయమని ఈటెల రాజేందర్ చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ రైతు వ్యతిరేకి అనటానికి ఇంతకంటే నిదర్శనం అవసరం లేదు : నిరంజన్‌రెడ్డి

(నేటి ఫోకస్ న్యూస్-నిర్మల్,అక్టోబర్26)



రైతుబంధును ఆపాలని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ రైతు వ్యతిరేఖ పార్టీ అనిమరోసారి రుజువైందని అటవీ, పర్యావరణ, శాఖ మంత్రిఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుందని, తెలంగాణ రైతాంగం, తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి అని కోరారు. జిల్లాలోని శాస్త్రినగర్‌లో గల క్యాంప్ కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ? ఈసీకి ఫిర్యాదుతో రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. రైతాంగానికి నష్టం చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతుబంధుపై అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగే ప్రభుత్వం యాసంగి పంట సాయాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని తెలిపారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ పార్టీ చూడటం సరైందనికాదనివ్యాఖ్యా నించారు.

# ఇంతకీ ఆ డైలాగ్ ఏంటంటే..?



గత పదేండ్లలో తెలుగు ఇండస్ట్రీలోకి దూసుకొచ్చిన బాణం విజయ్ దేవరకొండ. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరో అయిపోయాడు రౌడీ బాయ్. హిట్టు ఫ్లాపులతో పనిలేని ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ఇక రీసెంట్‌గా ఖుషీ ఇచ్చిన జోష్‌తో 'ఫ్యామిలీ స్టార్' అనే సినిమా చేస్తున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ టీజర్‌లో విజయ్ చెప్పిన ఒక డైలాగ్ సోషల్ మీడియాలో తెగ ఫేమస్ అవుతుంది. ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?. ఈ టీజర్‌లో 'లైన్లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కి లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కి పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే'.. అని విలన్ ఎగతాళిగా అంటాడు.. దీనికి విజయ్ దేవరకొండ సమాధానమిస్తూ.. 'భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషికాదా.. పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా.. ఐరెన్ వంచాలా ఏంటి? అని కూల్‌గా చెబుతాడు. దీంతో ఈ డైలాగ్ నెటిజన్లకు తెగ నచ్చేసింది. అందరూ ట్విట్టర్‌లో ఐరనే వంచాలా ఏంటి? అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఇక దీనికి సంబధించిన పోస్టులను మీరు చూసేయండి.

## చాలా ఏళ్ల తర్వాత ఇండియా
# ప్రియాంక చోప్రా

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియాలో పరిచయం అక్కర్లేని పేరు ఇది. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌లలో ఒకరైన ప్రియాంక.. ప్రస్తుతం హాలీవుడ్‌లో బిజీబిజీగా గడుపుతోంది. ఇక హాలీవుడ్ సింగర్ నిక్ జొనాస్‌తో పెండ్లి తర్వాత లాస్‌ఏంజెల్స్‌లో స్థిరపడిన ఆమె అప్పుడప్పుడు ఇండియాకి వచ్చి వెళ్తుంటారు. అయితే ప్రియాంక చోప్రా ఈ మధ్య ఇండియా వచ్చి చాలా రోజులు అవుతుంది. రీసెంట్‌గా తన కజిన్ పరిణీతి చోప్రా వివాహానికి కూడా ప్రియాంక హాజరు కాలేదు. ఇదిలా ఉంటే.. తాను ఇండియా వస్తున్నట్లు అభిమానులకు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుపుతూ ఇక ఆగలేను.. 'వన్ మినిట్ హోగయా ముంబై' అంటూ ప్రియాంక చోప్రా రాసుకొచ్చింది. దీనితో పాటు పాస్‌పోర్ట్‌ను ఫోటో తీసి పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అక్టోబర్ 27 నుంచి ముంబైలో జియో మామి ఫిల్మ్ ఫెస్టివల్ జరుగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఫెస్టివల్‌కు ప్రియాంక చోప్రా అధ్యక్షత వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో భాగంగానే ప్రియాంక ఇండియాకు వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రియాంక చోప్రా 2012లో 'ఇన్ మై సిటీ'తో హాలీవుడ్ సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఈ పాట హిట్టవ్వడంతో ప్రియాంకకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. 2013లో అమెరికన్ రాపర్ పిట్‌బుల్‌తో కలిసి 'ఎక్సోటిక్', 2014లో 'ఐకాంట్ మేక్ యు లవ్ మి' అనే పాటలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక 2015లో వచ్చిన హాలీవుడ్ టీవీ సిరీస్ క్వాంటికోతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అదే సమయంలో వయసులో తనకంటే పదేండ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్ల డేటింగ్ అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో 2018లో ఈ జంట ఒక్కటయ్యారు. అనంతరం 2022 ఏడాదిలో సరోగసి ద్వారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. వివాహమైన తర్వాత నుంచి ఆమె తన భర్త నిక్‌తో కలిసి లాస్‌ఏంజెల్స్‌లోనే ఉంటోంది. పలుహాలీవుడ్ చిత్రాల్లో నటిస్తూనే బాలీవుడ్ సినిమాలు నిర్మిస్తోంది.





## మరోసారి క్రేజీ పాన్ ఇండియా
# కాంబినేషన్
## మూడేళ్ల తర్వాత సూర్య 43తో తెరపైకి

మరోసారి పాన్ ఇండియా కాంబినేషన్ తెరపైకి రానుంది. 2020లో ఉత్తమ చిత్రంగా నేషనల్ అవార్డు దక్కించుకున్న తమిళ చిత్రం సురారైపొట్రు (తెలుగులో అకాశమేహద్దు) దేశ వ్యాప్తంగా మంచి జనాదరణ పొందిన విషయం తెలిసిందే. ఇందులో సూర్యా, అపర్ణ బాలమురళి ప్రధాన పాత్రలు పోషించగా జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించారు, సుధ కొంగర దర్శకత్వం వహించారు. ఇప్పుడు మళ్లీ మూడు సంవత్సరాల తర్వాతా దాదాపు అదే కాంబినేషనలో రెండో సినిమా సూర్యా 43 కోసం వారంతా చేతులు కలుపుతున్నారు. ఆ సినిమాలో నటించిన అపర్ణ బాలమురళి మినహ మిగతా వారంతా ఈ చిత్రానికి పని చేయనున్నారు. ఈ రోజు సాయంత్రం మేకర్స్ చిత్ర విశేషాలను అధికారికంగా ప్రకటించనున్నారు. అయితే పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నటించబోయే తారల లిస్టు కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. అందుతున్న సమాచారం ప్రకారం మళయాళ స్టార్స్ దుల్కర్ సల్మాన్, నజిరియా నజిమ్, బాలీవుడ్ యాక్టర్ మన హైదరబాదీ విజయ్ వర్మ ముఖ్య భూమికలు పోషించనున్నారు. జీవీ ప్రకాశ్ సంగీతం అందిచనున్నాడు. కాగా ఈ సినిమా 1967లో తమిళనాట జరిగిన హిందీ మూమెంట్, ఆ సమయంలో తమిళనాడు పరిస్థితుల అధారంగా నిజ జీవిత కథతో తెరకెక్కిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే సురారై పొట్రు సినిమాలో భారతదేశంలో మొదటిసారిగా అతి తక్కువ డబ్బుతో ఎయిర్ డెక్కన్ విమాన సర్వీసులు అందించిన జీఆర్ గోపినాథ్ బయోపిక్ తెరకెక్కించిన సుధ కొంగర మరోమారు ట్రూ ఈవెంట్స్‌తో సూర్యా వంటి పెద్ద స్టార్‌తో సినిమా చేయడం సర్వత్రా ఆసక్తి రేపుతున్నది. సుధ కొంగర తెలుగులో చివరగా విక్టరీ వెంకటేశ్ గురు చిత్రానికి దర్శకత్వం వహించారు.

# నిండు మనస్సుతో క్షమాపణ అడుగుతున్నా..



యాంకర్ సుమ ఈ పేరు తెలియని వారు ఉండరు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సుమ ఎవరు..? అని అడగ్గా టక్కున చెప్పేస్తారు. సుమ కేరళ కుట్టి అయినప్పటికీ తెలుగులో గడగడా మాట్లాడుతూ.. ప్రేక్షకుల్ని కట్టిపడేస్తుంటుంది. ఏ సినిమా ఈవెంట్, షో అయినా వ్యాఖ్యాతగా సుమ ఉండాల్సిందే. కొందరు దర్శక నిర్మాతలు సుమ డేట్స్ కోసం తమ ఈవెంట్స్‌ను కూడా పోస్ట్ పోన్ చేసుకుంటుంటారు. అంతటి గుర్తింపు తెచ్చుకున్న సుమ.. తాజాగా మీడియాను క్షమాపణలు కోరింది. పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా తెరకెక్కుతున్న సినిమా 'ఆదికేశవ'. ఈ సినిమాలోని 'లీలమ్మో' పాట విడుదల వేడుకను చిత్ర బృందం హైదాబాద్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్‌కు సుమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మీడియాపై నోరు పారేసుకున్నారు. 'మీడియా వారు స్నాక్స్‌ను భోజనంలా తింటున్నారు' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని ఓ విలేకరు సీరియస్‌గా తీసుకున్నారు. మీడియా వారిని అలా అనకుండా ఉండాల్సింది అని సుమ ముందే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీంతో సుమ స్పందిస్తూ.. 'మీడియా వారంతా నాతో చాలాకాలంగా కలిసి ప్రయాణిస్తున్నారు. 'నిండుమనస్సుతో క్షమాపణ అడుగుతున్నా' అన్నారు.



## మంగళవారంతో అజయ్‌భూపతి ఖాతాలో
# మరో హిట్..

దర్శకుడు అజయ్ భూపతి 'ఆర్ఎక్స్ 100' అనే సినిమాతో పరిచయం అయ్యాడు. అందులో కార్తికేయ, పాయల్ రాజపుట్ జంటగా నటించారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, విడుదలై ఐదేళ్లు అయింది. మొదటి సినిమా తోటే అందరి కళ్ళల్లో పడ్డ అజయ్ భూపతి రెండో సినిమా రావటానికి చాలా కాలం తీసుకున్నాడు. 'మహాసముద్రం'అనే సినిమా చేసాడు, శర్వానంద్, సిద్ధార్థ్ కథానాయకులు, కానీ సినిమా ఫ్లాప్ అయింది. మూడో సినిమా ఇప్పుడు 'మంగళవారం' విడుదలకి సిద్ధంగా వుంది. అజయ్ భూపతి ఒక సెన్సిబుల్ దర్శకుడు, మంచి సాంకేతిక నిపుణుడు, టాలెంట్ వున్న దర్శకుడు, ఈ ఐదేళ్లలో మూడు సినిమాలే చేసిన అతనికి ఇప్పుడు ఒక మంచి బ్రేక్ కావాలి. అది ఈ 'మంగళవారం'తో మళ్ళీ కొడతాడు అని అంటున్నారు. ఎందుకంటే అజయ్ భూపతి 'మంగళవారం' సినిమా చేస్తున్నాడు, తీస్తున్నాడంటే అంతగా ఎవరూ పట్టించుకోలేదు, కానీ ఈ సినిమా టీజర్, పాట, ట్రైలర్ విడుదలయ్యాక, ఈ సినిమాలో విషయం వుంది అని అర్థం అవుతోంది. అందుకే 'మంగళవారం' గురించి అందరూ మాట్లాడుకుం టున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమా ట్రైలర్ చూసి చాలామంది, సినిమా హిట్ అవుతుందని చెప్పారు, అలాగే ఈ 'మంగళవారం' ట్రైలర్ చూసి, ఈ సినిమా మంచి హిట్ అవుతుందని చెపుతున్నారు. ఇందులో మళ్ళీ పాయల్ రాజపుట్ కథానాయికగా నటిస్తోంది, అలాగే చాలామంది కొత్తవాళ్ళని తీసుకున్నాడు అజయ్. సినిమాలో విషయం వుండాలే కానీ, కొత్త, పాత ఎవరైనా ఒకటే.



## రెండో వివాహం చేసుకోబోతున్న
# అమలాపాల్

అమలాపాల్ దక్షిణాదిన బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు, సాంఘీక మాధ్యమంలో కూడా పోస్టులు పెడుతూ అభిమానులతో చాలా విషయాలు పంచుకుంటూ వుంటారు. తెలుగులో అల్లు అర్జున్, రామ్ చరణ్ పక్కన నటించిన అమల పాల్ తెలుగు ప్రేక్షకులకి కూడా బాగా పరిచయస్తురాలు. తెలుగులో రామ్ చరణ్ పక్కన నటించిన సినిమా 'నాయక్' అమలా పాల్ కి బ్రేక్ ఇచ్చింది. తెలుగులో తరువాత కొన్ని సినిమాలే మాత్రమే చేశారు అమల పాల్. అలాగే ఒక వెబ్ సిరీస్ 'కుడి ఎడమైనతే' లో కూడా నటించారు ఆమె. దర్శకుడు ఎఎల్ విజయ్ 'దైవ తిరుమగళ్' అనే సినిమాలో, అనుష్క శెట్టితో పాటు అమల పాల్‌ని కూడా తీసుకున్నాడు. అప్పుడే దర్శకుడు విజయ్, అమల ప్రేమలో పడ్డారు. కొన్నేళ్ల తరువాత 2014, జూన్ 12న పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే రెండేళ్ల తరువాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. విజయ్ తల్లిదండ్రులు, అమల పాల్‌ని సినిమాల్లో నటించవద్దు అని ఒక షరతు పెట్టడంతో, అమల అందుకు ఒప్పుకోకపోవటంతో 2017లో విడాకులు తీసుకోవటం జరిగింది అని అప్పట్లో అనుకున్నారు. అమల తరువాత వార్తల్లో ఉంటూ వస్తోంది. అప్పట్లో ఒక ఖరీదైన కారు కొన్నప్పుడు, పన్ను సరిగ్గా కట్టలేదని అమల పాల్‌ను అరెస్టు చేశారు అన్న వార్తలు బాగా వచ్చాయి.